క్లుప్తంగా

ఘనంగా ఏఐటీయూసీ వార్షికోత్సవం



ఆర్మూర్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో గురువారం ఏఐటీయూసీ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. నాయకులు మౌలానా, నరేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, బక్కన్న, సుభాష్, సాయన్న, రహీమ్, పేరోజ్, మ ంగ, జమున, రమేష్, బాలయ్య, పరుషరామ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటే డ్యూటీ చేస్తాం



ఆర్మూర్‌టౌన్: తాము ఏదైనా ఒకటే డ్యూటీ చేస్తామని ఆశవర్కర్లు తెలిపారు. ఈమేరకు ఆర్మూర్ మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని పీహెచ్‌సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లు శుక్రవారం పలువురు అధికారులకు సమస్యను విన్నవించారు. మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి సమగ్ర సర్వే, వైద్య సేవల డ్యూటీ చేయాలంటే రెండు చేయలేమని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్‌కు సమస్యను విన్నవించగా రెండు విధులు చేయాల్సిందేనని అన్నారు. అలాగే డిప్యూటీ కలెక్టర్‌ను కలిశారు. శనివారం ఉదయం ఆశా వర్కర్లందరూ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మోర్తాడ్: ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మార్కెట్ కమిటి డైరెక్టర్ కొర్రిపెల్లి లింగారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్‌లు సోమ దేవారెడ్డి, ఆడెపు గంగాప్రసాద్, దేశబోయిన సంజీవ్, బద్దం రవీందర్, వ్యవసాయాధికారి హరీష్, సహకార బ్యాంకు మేనేజర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



నందిపేట్: మండలంలోని ఆంధ్రనగర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథచారి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళి



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు జమీల్, లోక హన్మండ్లు, దేవిదాస్‌గౌడ్, దూడ వెంకటేష్, దమ్మాయి శ్రీను, రాజేందర్, ముత్యం, కొండూరు పోశెట్టి, నద్యూడ భూమన్న, నిఖిల్, నాగారాజ్, లక్ష్మీనారాయణ, గంగారెడ్డి, భూమేష్, హైమాద్, ప్రభుదాస్, చిన్నయ్య, గంగాధర్, చింతకుంట సురేష్, ఫెరోజ్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి యాదగిరి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ శ్రీహర్షిణి ఇటీవల ఇందిరా గాంధీ యూనివర్సిటీలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో నిర్వహించిన పాటలపోటీల్లో హర్షిణి పాల్గొని ప్రథమ బహుమతి సాధించిందన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, అధ్యాపకులు వారిని శుక్రవారం అభినందించారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పరిశీలించిన అధికారులు



ఎడపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్



బోధన్‌లో కమిషనర్ వెంకట నారాయణకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

సాక్షినెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6నుంచి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. సర్వేలో భాగంగా శుక్రవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇళ్లకు సిబ్బంది సర్వే స్టిక్కర్లు అంటించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, పలువురు అధికారులు పరిశీలించారు. బోధన్ మండలం లంగ్డాపూర్ గ్రామంలో అధికారులు, సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన చేసి ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌లో పర్యటించి, వివరాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే ఎడపల్లి, నవీపేట్ మండలాల్లో అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఆర్మూర్‌లో సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. డొంకేశ్వర్ మండలంలో ఎంపీడీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. చందూర్ తహసీల్దార్ కార్యాలయంలో సర్వే పత్రాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందస్తుగా ఇంటింటికి స్టిక్కరింగ్ చేస్తేనే సర్వేను సులభంగా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సర్వే విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రణాళిక ప్రకారం గుర్తించిన ఇంటికి వెళ్లి నమూనా పత్రాన్ని అందజేయాలని, ఆ తర్వాత నిర్ణీత ప్రామాణిక పద్ధతిలో కుటుంబ, ఇంటి, వివరాలను క్రోడీకరించాలని అన్నారు. ఇందుకోసం కేటాయించిన సిబ్బందిని సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు నిర్ధారించుకోవాలన్నారు. సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు



చందూర్‌లో సర్వే తీరును తెలుసుకుంటున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



బోధన్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి స్పష్టం చేశారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణ మహిళా సమాఖ్య మహాజన సభ నిర్వహించారు. సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్వాక్రా సంఘాల్లో లేని మహిళలను గుర్తించి వారితో నూతనంగా గ్రూపులు తయారు చేసి వారికి సైతం ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టణ మహిళా సమాఖ్య ద్వారా గతేడాది రూ. 11,38,278 మిగులు లాభం సాధించినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం మెప్మా, బోధన్ పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. కమిషనర్ వెంకట నారాయణ, మెప్మా డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ మాధవిలత, పట్టణ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్త్రీనిధి మేనేజర్ వరలక్ష్మి, కౌన్సిలర్లు పిట్ల సత్యం, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాతల అవస్థలు



రుద్రూర్ శివారులో ధాన్యం కిందకు వరద నీరు చేరకుండా కాలువ తీస్తున్న రైతులు

రుద్రూర్: అకాల వర్షంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని రుద్రూర్, రాయకూర్ సింగిల్ విండోల పరిధిలో 15రోజుల క్రితమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కానీ కొనుగోళ్లు ప్రారంభించలేదు. కోత కోసి ధాన్యం ఆరబెట్టిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం రెండు దఫాలుగా వర్షం కురవడంతో ఆరబెట్టిన ధాన్యం కాపాడుకోవడానికి అన్నదాతలకు అవస్థలు తప్పలేదు. ఈక్రమంలో పలువురు గత్యంతరం లేని పరిస్థితుల్లో దళారులకు ఆశ్రయిస్తూ, తక్కువ ధరతో నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మెస్ చార్జీల పెంపుపై హర్షం



దాస్‌నగర్‌లో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న హెచ్ఎం, టీచర్లు



వర్నిలో ప్లకార్డులతో సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్న విద్యార్థినులు

డొంకేశ్వర్/మాక్లూర్/వర్ని: గురుకుల పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను 40 శాతం పెంచడం పట్ల ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి బీసీ గురుకుల పాఠశాలలో, మాక్లూర్ మండలం దాస్‌నగర్ జ్యోతిబాపూలే పాఠశాలలో సిబ్బంది సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. వర్ని మండలం పాత వర్నిలోని విద్యార్థులు ప్లకార్డులు, పుష్పగుచ్ఛాలతో సీఎం, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

ఆధ్యాత్మికం..

నేటి నుంచి శ్రీచక్రేశ్వర శివాలయంలో నిత్యదీపోత్సవం

బోధన్‌రూరల్: దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్తీక మాసం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయంలో నేటి నుంచి (శనివారం) నిత్యదీపోత్సవము కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, ఆలయ ప్రధానార్చకులు గణేష్ మహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు దీపారాధన, సాయంత్రం ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుతుగుతుందని వారు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి స్వామివారి పల్లకిసేవ ఉంటుందన్నారు. 14న సామూహిక సత్యనారాయణ వ్రతం, 15న లక్షవత్తుల దీపోత్సవం, మాస శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు



ఎడపల్లి: మండలంలోని జానకంపేట లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

వైభవంగా దీపావళి వేడుకలు



హైదరాబాద్‌లో కుటుంబసభ్యులతో టపాసులు కాలుస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో లక్ష్మీదేవి పూజలు నిర్వహిస్తున్న అన్వేష్‌రెడ్డి



ఆర్మూర్‌లో పట్టణంలో..



పోతంగల్ మండల కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం దీపావళి పండుగను ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు, వ్యాపారులు ఇళ్ల, వ్యాపారసముదాయాలను మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సాయంత్రం వేళ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి టపాసులు కాలుస్తూ, సంబురాలు చేసుకున్నారు. హైదరాబాద్‌లో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి తన నివాసంలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి, ఎండీ ఉదయ్‌కుమార్‌తో కలిసి లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. టపాకాయలు కాల్చారు.



రెంజల్లలో..



బాల్కొండలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తున్న వ్యాపారులు



రుద్రూర్‌లో టపాసులు కాలుస్తున్న చిన్నారులు



దుబాయ్‌లో..



కొత్తపల్లిలో..

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

- పలువురి అరెస్టు
- నగదు, సెల్‌ఫోన్ల స్వాధీనం

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు పేకాట స్థావరాలపై పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆయా ప్రాంతాల్లో దాడులు జరిపి, పేకాడుతున్న వారిని అరెస్టు చేసి, కేసులు నమోదు చేశారు. అలాగే నగదును, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 55మందిని పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు. రూ.1,01,350నగదును, 25 ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మాక్లూర్ మండలంలో 15మంది పేకాటరాయుళ్లతోపాటు రూ.15,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. బోధన్, సాలూర మండలాల్లో 14మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి, రూ.15వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 30మందిని అరెస్టు చేసి, సుమారు రూ.30వేల నగదు స్వాధీనం చేసుకున్న ట్లు ఎస్సై కృష్ణకుమార్ వెల్లడించారు. రుద్రూర్ మండలంలో 39 మందిని అదుపులోకి తీసుకొని, రూ.68వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. మోస్రాలో పది మందిని అరెస్టు చేసి, రూ. 1లక్ష 14వేల నగదు, పది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపారు. కోటగిరి ఉమ్మడి మండలంలో 28 మందిని అరెస్టు చేసి, రూ.56వేలు స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై సందీప్ తెలిపారు. నవీపేట మండలంలో 30 మందిని, అరెస్టు చేసి, రూ. 57,130 నగదు, 17 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వినయ్ తెలిపారు. బోధన్‌లో పేకాట ఆడుతున్న 94 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 1,96,500,78 నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ వెంకట నారాయణ తెలిపారు. బాల్కొండ మండలంలో 19మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.23,790వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. మోర్తాడ్ మండలంలో 13మంది మందిని అరెస్టు చేసి, సుమారు రూ.36వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎడపల్లి మండలంలో 21 మందిపై కేసులు నమోదుచేశారని, రూ.14,300 నగదును సీజ్‌చేసినట్లు పోలీసులు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	సింగెం ఆగేన్ (హిందీ) -1.00 7.35 భూల్ భూలైయా-3 (హిందీ) - 4.10 10.45
స్క్రీన్-2 –	లక్కీ భాస్కర్(తెలుగు) -9.45 1.00 4.15 7.30 10.45
స్క్రీన్-3 –	అమరన్ (తెలుగు) -12.00 2.30 7.00 10.30
స్క్రీన్-4 –	క (తెలుగు) - 11.50 3.05 9.45 శ్రీమురళి బఘీర (తెలుగు) - 6.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగెం ఆగేన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 బోల్ భూలయ్య-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 బోల్ భూలయ్య-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బోల్ భూలయ్య (హిందీ)-9.35 4.10 సంగెం ఆగేన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగెం ఆగేన్(హిందీ)-9.25 క(తెలుగు)-12.35,7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 బోల్ భూలయ్య(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్-4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,572		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

చిన్నారులకు దుప్పట్ల అందజేత



రుద్రూర్: కోటగిరి మండలం గుమ్మడి ఫౌండేషన్ ఆశ్రమంలోని చిన్నారులకు శుక్రవారం అమ్మ, నాన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు అందచేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసుబాబు, జమీల్ పటేల్, రంగారావ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కమ్మర్‌పల్లి: మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి ప్రకటించిన రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు జైడీ శ్రీనివాస్, సంజీవ్ యాదవ్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నందిపేట్ (ఆర్మూర్): నందిపేటలో శుక్రవారం సీపీఐ ఎంఎల్ నాయకులు డీవీకే విగ్రహ ఆవిష్కరణ సభ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు గంగాధర్, రాజలింగం, అనంతరావు, మల్లన్న తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని తల్వేద గ్రామానికి చెందిన సంటోల్లా చంద్రవ్వకు వైద్య చికిత్స కోసం శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ అందజేశారు. నాయకులు పిప్పెర సాయారెడ్డి, గంగయ్య, గంగారెడ్డి, మెండు శ్రీకాంత్, అరుణ్‌గౌడ్, బోటు, కృష్ణ పాల్గొన్నారు.

ఆవుకు అంత్యక్రియలు



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శుక్రవారం ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి సాంప్రదాయ పద్ధతుల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

బాధ్యతల స్వీకరణ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కంటం గ్రామానికి చెందిన నితీష్ వర్మ శుక్రవారం మండల పశువైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వెలుడిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఫలితాల్లో ఆయన ఈ ఉద్యోగం సాధించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మాక్లూర్/పెర్కిట్(ఆర్మూర్): మాక్లూర్ మండలంలోని కల్లెడి ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్పందన, అఖిల, శ్రేయలు బాలికల హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా క్రీడాకారులను శుక్రవారం హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు. ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కీర్తన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం నరేందర్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం నరేందర్, విద్యార్థినిని, పీడీ రాజేష్‌ను అభినందించారు. మంచిర్యాల జిల్లా ఆసిఫాబాద్‌లో నవంబరు 2నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.